పెన్ పవర్
ప్రకాశం

# తంబల్లపల్లి వాసుల నీటికష్టాలు



**250 కుటుంబాలకు ఒకే ఒక్క బోరు -రెండేళ్లుగా పనిచేయని 6 బోర్లు బోర్లు**

**నీటి కష్టాలను సంబంధింత అధికారులకు విన్నవించినా రెండేళ్లుగా పట్టించుకోని వైన**

**నాకు సంబంధం లేదంటున్న ఆ ఊరి సర్పంచి**

**గొడువేళ్లబోసుకున్న గ్రామం వైపు తొంగిచూడని ఆర్ - డబ్ల్యూ అధికారులు**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

గిద్దలూరు మండలం తంబల్లపల్లి గ్రామప్రజలు గత రెండేళ్ళుగా నీటి కోసం పదరాని పాట్లు పాడుతూ నీటికష్టాలను సంబంధించిన శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా నిమ్మకునీరెత్తినట్లు ఉఅవహరిస్తూ, మీపాట్లు మీరే పడండి మాకేంటి అని అంటున్నారు, గ్రామంలో 6 బోర్లు ఉన్నా గ్రామం అంతటికీ ఒకే ఒక బోరు మాత్రమే పంచేస్తుండటంతో ప్రజలకు నీటికష్టాలు తప్పటం లేదు. తమ నీటికష్టాలను అధికారులకు ఎన్నిమార్లు తెలియపరచినా పెడిచేవినపెడుతున్నారే తప్పా గ్రామానికి వచ్చి సమస్యను పరిస్కారం చేద్దామన్న ఆలోచనలేక , మీపాట్లు మీరే పడండని అంటూ గ్రామాన్ని సంబంధిత శాఖ అధికారులు వదిలేశారని గ్రామస్తులు వాపోయారు, ఒకగ్రామమంలో 6 బోర్లు మరమ్మత్తులకు వస్తే అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో 250 కుటుంభాలకు ఒకేఒక బోరుమాత్రమే పనిచేస్తుందని.అదికూడా అరకొరవగా నీరు వస్తుండటం తో నీరు ఏమాత్రం చాలటం లేదని వాపోతున్నారు. గ్రామసర్పంచ్ గాని అటు అధికారులు గాని తమగోడు పట్టించు కొకపోతే తామేవరికి చెప్పుకొవ్వాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక పైగా అధికారులకు ఫిర్యాదు చేసినా మాకు చెప్పాల్సిన పనిలేదు మీపాట్లు మీవె, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, మీ చేతనైన పనిచేసుకోండి అనిహుంకరించటం కొసమెరుపు,గతారెండేళ్ళుగా నీటికోసం పడరాని పాట్లు పడుతున్నామని మహిళలు వాపోయారు. ఇక ఈభాధలు పడలేకే రోడ్డెక్కామని వారుతెలిపారు. 6 బోర్లు చెడిపోయి ఉండగా అధికారులు పట్టించుకోకపోవటం విచిత్రంగా ఉందని, స్థానిక ఆర్ డబ్ల్యూ అధికారులు గ్రామాల్లో నీటిసమస్యను పట్టించుకోకపోగా సమస్యను ప్రక్కనపెట్టి ఉన్నతాధికారుల కు అంతాసవ్యంగా ఉన్నట్లు చెప్పుతుంటారని వారు ఆరోపించారు. గ్రామాల్లో నీటి ఎద్దడిలేకుండా చూడాలని ప్రభుత్వం ఒకవైపు చెపుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం తంబళ్లపల్లె గ్రామంలో గత 2, సం, నుండి నేటికీ బోర్లు పనిచేయక నీళ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు అధికారులకు తమ సమస్య ఎన్నిసార్లు గ్రామస్తులు తెలియపరిచిన మాకు చెప్పాల్సిన పనిలేదు. మీ చేతనైన పని చేసుకోండి అంటున్నా అధికారులు ఇప్పటికైనా సంబంధించిన పై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్న గ్రామస్తులు.


# ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**- 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 28**





అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.బిల్ క్రింటన్ పౌండేషన్, టాటా పౌండేషన్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ ఆరోగ్యం చేసి ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. గడచిన ఏడాది కాలంలో కొండపి నియోజకవర్గంలో 732 మంది లబ్దిదారులకు 6కోట్ల 31 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. అనర్హుల పించన్లు తొలగించమని అన్ని వర్గాల ప్రజల నుండి విజ్ఞప్తులు అందడంతో పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ తొలగించడం జరగదని మంత్రి స్పష్టం చేసారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నామని అలాగే, బర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. పొగాకు రైతులకు అదనపు రుసుం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**ప్రజలందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు**





**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 28**

పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ డివైడ్ 74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ పనులకు శంకుస్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణం అభివృద్ధి వైపుగా దూసుకెళ్తుందని తెలిపారు.శాసనసభ్యుడిగా నన్ను గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల



మన్ననలు పొందటానికి కృషి చేస్తానని తెలిపారు. కందుకూరు పట్టణ ప్రజల అవసరాల తగ్గట్లు నూతనంగా రోడ్ల వెడల్పు, డివైడర్, కాలువలు నిర్మాణం పనులు చేపడుతున్నందువలన ప్రజలందరూ సహకరించి పట్టణ అభివృద్ధికి తమ వంతు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే హీరో మోటార్స్ షోరూమ్ మధ్య నుంచి నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు వారికి పట్టణ ప్రజలు పార్టీ నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్, పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నజీర్, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, రావి వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్న, షేక్ మూస, చుండి అక్కయ్య, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, అన్ని వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శుభ్రం

**పెన్ పవర్ కథనానికి స్పందన**



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగష్టు 28**

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్లను కమ్మేసిన చెట్లు,పొదలు,చెత్త సమస్యపై ఇటీవల పెన్ పవర్ దిన పత్రికలో వార్త వెలువడిన వెంటనే అధికారులు స్పందించారు.గత కొద్ది నెలలుగా నిర్లక్ష్యానికి గురై వాహన రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న ఈ మార్గాన్ని వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టారు.గ్రామపంచాయతీ సిబ్బందిని రంగంలోకి దింపి పొదలు తొలగించి,రోడ్లపై పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించారు.ఈ చర్యలతో సీసీ రోడ్డు మళ్లీ ప్రజలకు సౌకర్యవంతంగా మారింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ..ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడుతున్నాం కానీ ఎవ్వరూ పట్టించుకోలేదని పెన్ పవర్ దిన పత్రిక ద్వారా సమస్య వెలుగులోకి రావడంతో అధికారులు వెంటనే స్పందించారని ఇందుకు పెన్ పవర్ దిన పత్రికకు కృతజ్ఞతలు తెలియచేసారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

ఉపాధ్యాయులు నూతన విద్యా విధానానికి లోబడి బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డైట్ అధ్యాపకులు టి. వి. రామచంద్ర రావు అన్నారు గురువారం డైట్ పరిశీలకులు మండల విద్యాశాఖ అధికారుల బృందం మండలంలోని సిఎస్పురం ఎస్టీ, సిఎస్పురం మెయిన్ ప్రాథమిక పాఠశాలలు, సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల రోలు, హాజరు, సిలబస్ , వర్క్ బుక్ లు, అసెస్ మెంట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం అమలు వంటి అన్ని అంశాలు పరిశీలించారు విద్యార్థులు అభ్యాసన స్థాయిలను, ఎఫ్.ఎ వన్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడు రోజులపాటు మండలంలోని పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని నివేదికలను నేరుగా రాష్ట్ర కమిషనర్ కి పంపించడం జరుగుతుందని డైట్ పరిశీలకులు టి.వి. రామచంద్రరావు తెలిపారు పాఠశాలల తనిఖీ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు టి వి రామచంద్ర రావు, మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెజిబివి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రూ 2 కోట్లు వ్యయంతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని కెజిబివి లో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం రూ 1.25 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను శని వారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు.

# బెల్లంకొండ కళాశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 28**

మండలంలోని కంబాలపాడు గ్రామం వద్ద గల బెల్లంకొండ కళాశాలలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పర్యవేక్షణలో కళాశాల ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలను బెల్లంకొండ విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, బెల్లంకొండ విజయలక్ష్మి లు స్వయంగా పర్యవేక్షించారు. అలాగే విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా పూజలు జరిపి, విద్యార్థుల పట్ల తమకున్న ప్రేమానురాగాలను వ్యక్తపరిచారు. ఎంతో సాంప్రదాయబద్ధంగా వినాయకునికి పూజలు నిర్వహించిన బెల్లంకొండ కళాశాల ప్రాంగణంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సి-2025 సర్టిఫికేట్ వెరిఫికేషన్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 28**

గురువారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు రూరల్ మండల పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలోగల శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలను సందర్శించి డిఎస్సి-2025 కు సంబంధించి జరుగుచున్న సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, విద్యా శాఖాధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, విద్యా శాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిరుత పులికూన పట్టుబడిందంటూ

**చిరుత కూడా సంచరిస్తూ ఉంటుందని గ్రామస్తులు భయాందోళన.**
**గాయాలతో ఉన్న చిరుత కూనకు సపర్యలు చేసి అటవీశాఖ అధికారులకు అప్పగింత.**
**చిరుత కూన కాదు ,(అడవి పిల్లి) జంగిల్ క్యాట్ అని నిర్ధారించిన అటవీశాఖ అధికారులు.**
**ఊపిరి పీల్చుకున్న హసనాపురం, పరిసర గ్రామాల ప్రజలు.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలు మండలం హసనాపురం గ్రామ పొలాల్లో సంచరిస్తున్న అడవి జంతువు కూనను సోమవారం సాయంత్రం ఆ గ్రామస్తులు పట్టుకున్నారు. రైతులు పొలాల్లో పనిచేస్తుండగా అటుగా వచ్చిన చిన్నపాటి అడవి జంతువును రైతులు చాకచక్యంగా పట్టుకున్నారు. అయితే అది చిరుత పులి కూనగా పలువురు భావించటంతో ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలో పట్టుబడిన జంతువును చూడాలని ఆసక్తి, మరోవైపు తల్లి చిరుత కూడా పరిసర ప్రాంతాలలో సంచరిస్తూ ఉండవచ్చని అనుమానాలతో ప్రజలు ఒకింత భయాందోళనకు గురయ్యారు. దీనితో గ్రామాలలో కలకలం రేగింది. పట్టుబడిన చిరుత కూన గాయాలతో ఉండటంతో హసనాపురం గ్రామానికి చెందిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు చిరుతకూనకు సపర్యలు చేసి ఒక బుట్టలో బంధించి పెట్టారు. అడవి జంతువులు దాడి చేయడంతో గాయపడిన చిరుత కూన వాటి నుంచి తప్పించుకొని పొలాల వైపు వచ్చి ఉంటుందని భావించారు. చిరుత కూనకు ఆహార పానీయాలు అందించి కొమరోలు పోలీసులకు, గిద్దలూరు అటవీ శాఖ అధికారులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత పులికూన పట్టుబడిందనే సమాచారం పరిసర గ్రామాల ప్రజలకు చేరడంతో దానిని చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలి హసనాపురానికి వచ్చారు. ఈలోగా పోలీసులు అటవీశాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు హసనాపురం గ్రామానికి చేరుకొని పట్టుబడిన చిరుతకూనను స్వాధీనం చేసుకుని గిద్దలూరు అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. అయితే పట్టుబడిన చిరుతకూనను పరిశీలించిన అటవీశాఖ అధికారులు అది చిరుత పులి పిల్ల కాదని ,(జంగిల్ క్యాట్) అడవి పిల్లి అని నిర్ధారించారు. జంగిల్ క్యాట్ చిరుత పులి కూన ఆనవాళ్ళతో ఉండటంతో ప్రజలు దానిని చిరుత పులికూనగా భావించి ఆందోళన చెందారని అటవీశాఖ అధికారులు తెలిపారు. అడవి జంతువులు దాడి చేయడంతో వాటి నుంచి కాపాడుకునేందుకు జంగిల్ క్యాట్ గ్రామ సమీప పొలాల్లోకి వచ్చి ఉంటుందని వారు తెలిపారు. తమకు పట్టుబడింది చిరుత పులి కూన కాదని, అది జంగిల్ కాట్ అని నిర్ధారణ కావడంతో హసనాపురం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన జంగిల్ క్యాట్ కు వైద్య చికిత్సలు అందించి కోలుకున్న తరువాత దానిని నల్లమల అడవులలో వదిలేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

## విద్యా పరిరక్షణ

# సైకిల్ యాత్ర ప్రారంభం...

**గిద్దలూరులో జెండా ఊపి యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ అఖిల భారత కమిటీ సభ్యులు ఓ. పరమేశ్.**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర మొదటి రోజు గిద్దలూరులో ప్రారంభం అయింది. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఓ పరమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని. గత రెండు దఫాలుగా విద్యార్థి సంఘాలతో చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంక్షేమ హాస్టల్స్ కు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3000 పెంచాలి వార్డెన్, సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, సొంతభవనాలు ఏర్పాటు చేయాని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీకే రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలనీ ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి, మార్కాపురం మెడికల్ కాలేజీ, దర్శి డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలనీ ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలనీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలనీ మధ్యాహ్న భోజన పథకానికి మెస్ చార్జీలు పెంచాలనీ మార్కాపురం గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ,ఒంగోలులో ప్రభుత్వ డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాత్రలో బృందం నాయకులు సిహెచ్.వినోద్, బి. వీరాస్వామి, పాండురంగారావు, ఆనంద్,అరుణ్,అశోక్. నాయకులు కె.విజయ్, తేజ, అరోనూ, అశోక్,అమర్ పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం

**3వరోజు కంభం చెరువులో నిమజ్జనం -మసీదుల వద్ద భారీ పోలీస్ బందోబస్తు.**

**నిఘా కేంద్రాల తో పోలీసులు పహారా -వినాయకుని విగ్రహాలతో ప్రశాంతంగా గ్రామోత్సవం.**







**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 28**

వినాయక చవితి పండగ ప్రశాంతంగా జరుపుకొని పూజలు అందుకున్న గణనాథులను గురువారం సాయంత్రం కంభం చెరువులో నిమజ్జనం చేశారు. 3 రోజులు పూజలు అందుకున్న గణనాథులు ఎట్టకేలకు నిమజ్జనానికి బయలుదేరారు. కంభం పట్టణంతోపాటు పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన మండలపలలో కొలువుదీరిన గణనాధులకు విశేష పూజలు చేశారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా నవవస్త్ర గణపతి వద్ద పలువురు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆయా కుటుంబాల వారు ప్రతిమలను ప్రత్యేక పూజలు అనంతరం చెరువులో నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే లడ్డు పాటలు నిర్వహించి లడ్డు దక్కించుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. స్థానిక జయప్రకాష్ వీధిలో 7 అడుగుల వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. యువత ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొన్నారు. అనేక విగ్రహాల వద్ద రూ 25 వేల నుండి లక్షకు పైగా లడ్డు వేలం పాటలు జరిగినట్లు సమాచారం. వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జంగంగుంట్లలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ,కందుల నారాయణరెడ్డి. వినాయక చవితి పండుగ సందర్భంగా జంగం గుంట్ల గ్రామాలలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కంభం లోని పలు వినాయకుని విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**వ్యవసాయ అధికారి పి మధుబాబు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని రేగులచెలుక మరియు చెన్నపునాయునిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రం అధికారుల ద్వారా తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని తెలిపారు వరి పంటలో ఆకు చుట్టు పురుగు నివారణ యాజమాన్యం గురించి, మొక్కజొన్న పంటలో కాండం తొలుచుపురుగు నివారణ గురించి, అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 31 వరకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి అరత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు వి.శ్రీకాంత్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**వ్యవసాయ విస్తరణ అధికారి అరుంధతి**





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 28**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని పొదిలి వ్యవసాయ శాఖ విస్తరణాధికారి కె అరుంధతి చెప్పారు. గురువారం నాడు మండలంలోని మాదాల వారి పాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో విస్తరణాధికారి అరుంధతి సమావేశం జరిపారు. ఈ సందర్భంగా అరుంధతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అలాగే రైతులు సాగు చేసిన పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను అరుంధతి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక, సాంకేతిక అభివృద్ధితో వ్యవసాయ

## యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులోకి కూలీల కొరత, పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి డ్రోన్" ఎంతగానో ఉపయోగం ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

గిద్దలూరు మండలం లోని దిగువమెట్ట తాండ గ్రామం లో శ్రీ రామ కిసాన్ డ్రోన్ ఎఫ్. యం. బి గ్రూప్ కి వ్యవసాయ శాఖ ద్వారా 80% శాతం సబ్సిడీ పై పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శాసన సభ్యులు, గిద్దలూరు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వ్యవసాయ రంగం లో కూటమి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునిక, సాంకేతిక అభివృద్ధితో వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని వస్తుందని, సాగులో సమయం, కూలీల కొరత, పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి "డ్రోన్" ఎంతగానో ఉపయోగపడుదన్నారు ఆయన గురువారం డ్రోన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు . డ్రోన్ ను ప్రారంభించారు. కాకుండా ఎమ్మెల్యే డ్రోన్ స్వయంగా ఆపరేట్ చేసి డ్రోన్ పనితీరును పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయాన్ని పండుగచేయాలనే దృఢ సంకల్పంతో ఉందన్నారు. అదునికవ్యవసాయా పనిముట్లను వాడి శ్రమ తగించుకోటం తోపాటు ఖర్చును తగ్గించుకోవచ్చున్నారు. నేడు రైతులు ఆధునిక సాంకేతికతను అందుకొని అధిక దిగుబడులు తేయాలన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. డ్రోన్ ద్వారా అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రావణాలు నీటిలో కరిగే ఎరువులను ఎకరానికి కేవలం 8-10 నిముషాల్లో పిచికారి చేయవచ్చని, రైతులు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సులభతరంగా పిచికారి చేసుకోవచ్చున్నారు. ఈ డ్రోన్ పరికరం పూర్తి ఖరీదు రూ. 9,80,000/- సబ్సిడీ రూ. 784000/- వీటిలో మొదటి రైతు రూ. 200000/- కట్టగా మిగిలిన రూ. 780000/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గిద్దలూరు లోన్ ఇచ్చివున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్, బైలడుగు బాలయ్య, జడ్పిటిసి సభ్యులు, గిద్దలూరు బుడత మధుసూదన్,వ్యవసాయ పరపతి సంఘం సంజీవరావుపేట చైర్మన్ రామసుబ్బయ్య,నాయకులు ప్రతాప్ రెడ్డి,మార్తాల సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు(ఇంచార్జి ) కె. రాజశ్రీ, వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి, మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, జక్కం మెర్సీ, యూనియన్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వి నాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. గిద్దలూరు మండలం లోని దిగువమెట్ట తాండ గ్రామం లో శ్రీ రామ కిసాన్ డ్రోన్ ఎఫ్. యం. బి గ్రూప్ కి వ్యవసాయ శాఖ ద్వారా 80% శాతం సబ్సిడీ పై పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా గౌ. శాసన సభ్యులు, గిద్దలూరు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు పాల్గొని వ్యవసాయ రంగం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునిక, సాంకేతిక అభివృద్ధితో వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని వస్తుంది. సాగులో సమయం, కూలీల కొరత, పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి "డ్రోన్" ఎంతగానో ఉపయోగపడుతుందని, అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రావణాలు నీటిలో జరిగే ఎరువులను ఎకరానికి కేవలం 8-10 నిముషాల్లో పిచికారి చేయవచ్చని, రైతులు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సులభతరంగా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. ఈ డ్రోన్ పరికరం పూర్తి ఖరీదు రూ. 9,80,000/- సబ్సిడీ రూ. 784000/- వీటిలో మొదటి రైతు రూ. 200000/- కట్టగా మిగిలిన రూ. 780000/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గిద్దలూరు వారు లోన్ ఇచ్చివున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్, గిద్దలూరు బైలడుగు బాలయ్య, జడ్పిటిసి సభ్యులు, గిద్దలూరు బుడత మధుసూదన్,వ్యవసాయ పరపతి సంఘం సంజీవరావుపేట చైర్మన్ రామసుబ్బయ్య,నాయకులు ప్రతాప్ రెడ్డి,మార్తాల సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు(ఇంచార్జి ) కె. రాజశ్రీ, వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి, మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, జక్కం మెర్సీ, యూనియన్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వి నాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 28**

పొదిలిలో వినాయక చవితి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించడంతోపాటు సాంప్రదాయ బద్ధంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి డాక్టర్ సౌమ్యతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29న వినాయక నిమజ్జన సందర్భంగా పాఠశాలలకు సెలవు



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

వినాయక నిమజ్జన సందర్భంగా ఈనెల 29వ తేదీ శుక్రవారం కొమరోలు మండలంలోని అన్ని పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటించామని కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఈనెల 29వ తేదీన వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోనున్నారని వారు తెలిపారు .వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సవాలతో పాల్గొనాలనే ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ,ఎయిడెడ్ ,ప్రైవేటు విద్యాసంస్థలకు శుక్రవారం సెలవు దినంగా ప్రకటించినట్లుగా వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## పత్తి దిగుమతి సుంకం రద్దుకు వ్యతిరేకంగా పోరాడండి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 28**

పత్తి దిగుమతులపై దిగుమతి సుంకం కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, పత్తి పంట దిగుమతులపై దిగుమతి సుంకం రద్దు చేయడం అంటే పత్తిరైతుల ప్రయోజనాలపై గొడ్డలి వేటు వంటిదని ఎస్కేయం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు పట్టణంలోని కామ్రేడ్ మాదాల నారాయణస్వామి స్మారక భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) సమావేశం జరిగినది. చుండూరి రంగారావు మాట్లాడుతూ పత్తి దిగుమతులపై రద్దు చేసిన దిగుమతి సుంకాలు పునరుద్ధరించాలని, పత్తి పంట క్వింటాలకు 10,075 రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి పంట దిగుమతులపై సుంకాలు రద్దు ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రైతు సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) పిలుపుమేరకు మార్కాపురం డివిజన్, దర్శి నియోజకవర్గంలో తాళ్లూరు,ముండ్లమూరు మండలాల్లోనూ ఆగస్టు 30,31వ తేదీల్లో ప్రచారం చేయాలని సెప్టెంబర్ 1వ తేదీ మార్కాపురం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాచేయాలని, ఒంగోలు కలెక్టరేట్ ముందు సెప్టెంబర్ 2వ తేదీ ధర్నా చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) సమావేశం నిర్ణయించిందని తెలియజేశారు. ఈ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎల్బీజీ భవన్ జిల్లా అధ్యక్షులు దుద్దూరి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె,వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి, అఖిల భారత రైతు -కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే హనుమంతరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఆర్,మోహన్, కౌ లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి, బాలకోటయ్య, అఖిలభారత రైతు- కూలీ సంఘం జిల్లా నాయకులు ఎన్. హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కొమరోలులో వాడవాడలా కొలువుతీరిన గణనాథులు

**మండపాల ఏర్పాటు, పూజా కార్యక్రమాలతో సందడిగా మారిన వీధులు.**

**మూడో రోజు శుక్రవారం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకుంటున్న భక్తులు.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28.**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని వాడవాడలా గణనాథులు కొలువు తీరారు. వినాయక చవితి పర్వదినాన్ని సోమవారం కొమరోలు మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ సందర్భంగా మట్టి విగ్రహాలతో ఇళ్లలో పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం సమీప వాగులు వంకలలో నిమజ్జనం చేశారు. కాగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు పట్టణంతోపాటు దాదాపు అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొమరోలులో వినాయక విగ్రహాలు ఈ ఏడాది లభించకపోవడంతో ఆదివారం గిద్దలూరు తదితర ప్రాంతాలకు వెళ్లి విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లలో వాటిని ఏర్పాటు చేసుకుని మేళ తాళాలు బాణసంచా కాల్పులు చిన్నారుల కేరింతలతో వాటిని ఆదివారం సాయంత్రానికి గ్రామాలకు చేర్చి మండపాల్లో ప్రతిష్టించారు. సోమవారం మండపాలకు సమీపంలో ఉన్న వీధి ప్రజలు వినాయక విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్ఛారనలతో పూజలు నిర్వహించారు. దీనితో సోమవారం మధ్యాహ్నం వరకు వీధులు భక్తిపారవశ్యంతో నిండి సందడిగా మారాయి. కొమరోలు లోని ప్రధాన విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం తెల్లవారుజాము నుంచి భక్తులు పోటెత్తారు. ఇక సోమవారం నుంచి ప్రతిరోజు వినాయక విగ్రహాలకు పూజ నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పూజా కార్యక్రమాలు అనంతరం శుక్రవారం వినాయక విగ్రహాలను నిమజ్జనాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు .విగ్రహాల ఏర్పాటు ,నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డ్రోన్ కెమెరాతో పాటు గ్రామాలలో పర్యటించి పర్యవేక్షిస్తున్నారు. కొమరోలు పట్టణంలోనే 14 చోట్ల మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామానికి సగటున రెండు ,మూడు విగ్రహాలను ఏర్పాటు చేసి పూజ నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా పలు గ్రామాలలో ఆటపాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు నిమజ్జనం రోజున బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్








**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

కనిగిరి డిఎస్పి అయిన పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ వార్షిక తనిఖీల్లో భాగంగా 28.08.2025న గురువారం ఉదయం పొన్నలూరు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కవాతును తిలకించారు. అనంతరం స్టేషన్ రికార్డులను, సీడీ ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సంతృప్తి చెంది సిబ్బంది యొక్క యోగక్షేమాలు తెలుసుకొని పోలీసు సిబ్బందితో ప్రస్తుతం వినాయక చవితి ఊరేగింపు కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని కఠినంగా తెలిపారు. మండల పరిధిలోని మహిళా పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి యొక్క విధుల గురించి ప్రస్తావిస్తూ వారికి కేటాయించబడిన గ్రామాల్లోని విషయాలను తెలుసుకుని అనంతరం స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటినారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే అనుక్, కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్ విదేశ పర్యటన విజయవంతం

**హర్షం వ్యక్తం చేసిన ఆళ్ల భాస్కరరావు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా సిఎస్పురం గ్రంథ పాలకుడు, ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఆళ్ల భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లాంటా, వర్జీనియా, న్యూయార్క్, డల్లాస్ ప్రాంతాలలోని అనేక గ్రంథాలయాలను సందర్శించి ఆ ప్రాంతాలలోని విధి విధానాలను, సాంకేతిక వనరులను, పాఠకులకు అందిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, అమెరికా పర్యటన ద్వారా ఆధునిక గ్రంథాలయాల సదుపాయాలు పాటక కేంద్రీత విధానాలను తెలుసుకొని ఆ అనుభవంతో రాష్ట్రంలోని గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడుతుందని, విజయవంతంగా పూర్తి చేసుకొని నరసరావుపేటకు విచ్చేసిన సందర్భంగా స్వదేశగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

గిద్దలూరు మండలం, బుర్జుపల్లె తాండకు చెందిన బద్రి నాయక్ నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కాకినాడ రంగరాయ్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలవా వేసి సన్మానించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన బద్రినాధ్ ను, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యశించి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామకృష్ణ బుక్కే హంజు నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# కూనిపాలెం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం



**వలేటివారిపాలె పెన్ పవర్ ఆగస్టు 28**

వలేటివారిపాలెం మండలం లోని కూని పాలెం రైతుసేవ కేంద్రంలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి గురువారం నిర్వహించారు.గ్రామం లో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలలో అనుసరించాల్సిన మెళుకువలు మరియు చీడపీడల నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ పొలాలను పంట వేసిన ఈ పంటలో నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ యంత్రాల సర్వే లో రైతులు తమ దగ్గర ఉన్న ట్రాక్టర్ గొర్రు నాగళ్లు ఇతర యంత్రాలను వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

వినాయక చవితి సందర్భంగా గిద్దలూరు పట్టణం, మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు మొదటగా గిద్దలూరు మండలంలోని పెద్దచెరువు కృష్ణంశెట్టిపల్లె గ్రామాల్లోని వినాయకుని విగ్రహాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని రేడియో బావి సెంటర్, కొంగవీడు రోడ్డులోని పూసలబజారు, రాచర్ల రోడ్డు, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని నియోజకవర్గంలోని రైతాంగానికి, ప్రజలకు మేలు జరగాలని ఆ భగవంతుడి ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకల సందర్భంగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందచేయటంతో భక్తులు, కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలంతా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.

# పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా దొడ్ల దుర్గేష్ రెడ్డి

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ ఆగస్టు 28**

మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా దొడ్ల దుర్గేశ్ రెడ్డిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రకటించారు. గురువారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వగృహంలో దుర్గేష్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన విజయానికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి దొడ్డ దుర్గేశ్ రెడ్డి అని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అతను పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# పల్లెటూరి కుర్రాడి ప్రతిభ ఎన్ఐటీలో పీహెచ్‌డీ పట్టా

పల్లెటూరి కుర్రాడి ప్రతిభ ఎన్ఐటీలో పీహెచ్‌డీ పట్టాపల్లెటూరి కుర్రాడి కష్టపడి సాధించిన ఘన విజయం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన చిన్ననాటి నుండే చదువుపై ఆసక్తి చూపిన ఈ కుర్రాడు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ విద్యా మార్గంలో ముందడుగులు వేశాడు. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు అర్ధవీడులోనే చదువుకుని బలమైన పునాది వేసుకున్నాడు. తరువాత ఆరు నుండి పదవ తరగతి వరకు అర్ధవీడు గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఈ దశలోనే తన ప్రతిభతో ఉపాధ్యాయుల ప్రశంసలు పొందాడు. ఇంటర్మీడియట్‌ను చిల్లకూరు గురుకుల పాఠశాలలో పూర్తి చేశాడు. ఈ కాలంలో తనకు ఉన్న పట్టుదల మరింతగా పెరిగింది. గ్రామీణ వాతావరణంలో పెరిగినా పెద్ద కలలతో ముందుకు సాగాడు. ఈయన సొంత గ్రామం అర్ధవీడు మండలం చీమలేటిపల్లె కుగ్రామం. బీటెక్ ను అమరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, నర్సరావుపేటలో పూర్తి చేశాడు. అక్కడ తన సాంకేతిక ప్రతిభను నిరూపించాడు. తరువాత గేట్ పరుక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంటెక్‌ను విజయవాడలోని పీవీపీ సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అభ్యసించాడు. ఈ స్థాయిలో తన పరిశోధనా దృక్పథం మరింతగా పెరిగింది. కష్టపడి చదివి, ప్రతీ పరీక్షలో ప్రతిభ కనబరిచాడు. ఎన్ఐటి కర్ణాటకలో పీహెచ్‌డీ చేయాలన్న ఆశయంతో ఎన్ఐటి కర్ణాటక , సూరత్ కల్ నందు ప్రవేశం పొందాడు. సోలార్ ఇర్రేడియన్స్ ఫోర్కాస్టింగ్ ఫర్ఫార్మెన్స్ ఎన్ హన్స్మెంట్ యూజింగ్ అడ్వాన్స్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ నందు పరిశోనన చేసినందుకు గాను ఈయన పిహెచ్ డి పట్టా పొందారు. ఈయనకు గైడ్స్ గా డాక్టర్ తుకారం మోగర్ మరియు ప్రొఫెసర్ దెబషిషా జెన అనువారు వ్యవహరించారు. తన పట్టుదలతో అడుగడుగునా విజయాలను అందుకున్నాడు. ప్రతీ దశలో తల్లిదండ్రులు, గురువులు ఇచ్చిన ప్రోత్సాహం కీలకంగా మారింది. గ్రామీణ వాతావరణం నుండి జాతీయ స్థాయి విద్యాసంస్థ వరకు చేరడం గొప్ప సాధన. సాధారణ పల్లెటూరి పిల్లాడి ఈ విజయం అందరికీ ప్రేరణనిస్తోంది. పాఠశాల స్థాయిలోనే కష్టపడి చదివిన తీరు అతనిని ఉన్నత శిఖరాలకు చేర్చింది. ఎన్ఐటీలో పీహెచ్‌డీ సాధించడం అతని విద్యా ప్రయాణానికి కొత్త మైలురాయి. తన కృషి, పట్టుదలతో ఐదు సంవత్సరాల పరిశోధన తరువాత పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందగలిగారు. ఇటీవల నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో ఆయనకు పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాక, గ్రామానికి గర్వకారణం.





తన కృషితో సాధించిన ఈ పట్టా అందరికీ స్ఫూర్తిదాయకం. సాధారణ స్థితిలో పుట్టినవాడు కృషితో అసాధారణ శిఖరాలను తాకగలడని నిరూపించాడు. తన విజయంతో పల్లెటూరి విద్యార్థులకూ పెద్ద ఆశ కలిగింది. అతని జీవన ప్రయాణం నిజంగా ఒక స్ఫూర్తిదాయక గాథ. ఒక చిన్నారి నుండి డాక్టరేట్ వరకు తీసుకున్న ప్రతి అడుగు కష్టసాధ్యం. కానీ ఆయన మాత్రం వెనుదిరగలేదు. ప్రతీ విఘ్నాన్నీ సవాలుగా స్వీకరించాడు. తన పట్టుదలే అతనికి బలమైంది. కుటుంబం ఇచ్చిన మద్దతు మరింత ప్రోత్సాహం కలిగించింది ప్రతీ గురువు ఇచ్చిన మార్గ దర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. తన సహచరులకు కూడా ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచాడు. గ్రామీణ బాలుడు జాతీయ స్థాయి పరిశోధకుడిగా ఎదిగాడు. ఇది కేవలం వ్యక్తిగత కీర్తి మాత్రమే కాదు. సమాజానికి కూడా ఇది గర్వకారణం. చిన్నచిన్న అడ్డంకులు అతనిని ఆపలేకపోయాయి. తన కష్టానికి తగిన ఫలితం చివరికి దక్కింది. పల్లెటూరిలో చదువు మొదలుపెట్టి, ఎన్ఐటీలో డాక్టరేట్ సాధించడం అరుదైన ఘనత. తనలాంటి విద్యార్థులు మరింతగా చదువులో రాణించాలి అన్నది అతని ఆకాంక్ష. తన విజయాన్ని తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుని చూసుకున్నారు. స్నేహితులు ఆనందంతో శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు అతన్ని అభినందిస్తూ గర్వపడ్డారు. తన పట్టుదలతో సాధించిన ఈ విజయమే నిజమైన ప్రేరణ. పల్లెటూరి కుర్రాడి ఈ ప్రయాణం విద్యార్థులందరికి మార్గదర్శకం, ఎంత కష్టం వచ్చినా విద్యతో ఉన్నత స్థానాలను పొందవచ్చని నిరూపించాడు. ఎన్ఐటీలో పీహెచ్‌డీ పట్టా సాధించడం అతని జీవితంలో ఒక గొప్ప మలుపు. తన ప్రతిభతో భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలన్న ఆశతో ముందుకు సాగుతున్నాడు. పల్లెటూరి నుండి పీహెచ్‌డీ వరకు అతని ప్రయాణం నిజంగా చరిత్రాత్మకమైంది. ఈ సందర్భంగా డా. మద్దెర్ల చిరంజీవి మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన మద్దెర్ల చిన్న సుబ్బరాయుడు , గాలెమ్మ వల్లనే ఉన్నత చదువులు చదివినట్లు తెలిపారు. వారి మేలు నేను ఎన్నటికీ మరవలేనిదని కొనియాడారు.

# ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం, దిగువమెట్ట తాండా లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటిని అందించే పైపులైన్ పనులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. మొదటగా పూజా కార్యక్రమంలో పాల్గొని, జేసీబీ ద్వారా పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అందులో భాగంగానే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించటమే తమ లక్ష్యమన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందన్నారు.. గత పాలకులు రాష్ట్రంలో సంక్షోభం సృష్టిస్తే, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామన్నారు.. సూపర్ సిక్స్ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, హనుమంత రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి శ్రీకారం చుట్టాలి - వామపక్షాల పిలుపు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 28**

ఆంధ్రప్రదేశ్‌లో మరో విద్యుత్ పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం వచ్చిందని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. విద్యుత్ సంస్కరణలు విరమించకుంటే, ప్రజాగ్రహంతో ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని నేతలు ఘాటుగా హెచ్చరించారు. ప్రకాశం భవన్ వద్ద గురువారం జరిగిన 'ప్రతిజ్ఞా దినం' కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు 25 ఏళ్ల క్రితం బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, సిపిఐ ఎంఎల్; జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు జీతగానిగా విద్యుత్ సంస్కరణలు తెచ్చిన చంద్రబాబు మరోసారి అదే దారిలో నడుస్తున్నాడని దుయ్య బట్టారు. కేంద్రం అండతో రాష్ట్రాన్ని ఆదానీ, అంబానీల అడ్డాగా మారుస్తున్నాడని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని పిలుపు ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చి వాటినే అమలు చేయడం సిగ్గుచేటు అని విరుచుకుపడ్డారు. సూర్య ఘర్ పథకం పేరిట కోట్లాది రూపాయల డ్వాక్రా నిధులను మళ్లించే కుట్ర జరుగుతోందని ఆమె ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రూ.1750 కోట్లతో అమెరికాలో అదానీతో ఒప్పందం కుదుర్చుకున్న జగన్‌ను జైలుకు ఎందుకు పంపలేకపోతున్నారు? డబుల్ ఇంజిన్ సర్కార్, జగన్ కలిసి ఆదానీకి అండగా నిలుస్తున్నారని దుయ్య బట్టారు. దమ్ముంటే జగన్‌ను జైలుకు పంపండి; అని సవాల్ విసిరారు.ప్రతిజ్ఞా దినం కార్యక్రమంలో సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సిపిఎంఎల్ నాయకులు ఆర్.మోహన్; సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ చుండూరి రంగారావు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్ నారాయణ, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి లు ప్రసంగించారు. తొలుత కార్యక్రమంలో జి ఈశ్వరయ్య రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు నేతృత్వంలో మరో విద్యుత్ ఉద్యమం చేపట్టాలని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వి.బాలకోటయ్య, కె.రమాదేవి, సీనియర్ నాయకులు పమిడి వెంకట్రావు, సిపిఐ ఎం ఎల్ నాయకులు ఎస్ లలిత కుమారి, న్యూ డెమోక్రసీ నాయకులు బి పద్మ, ఎల్ రాజశేఖర్, సిపిఐ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, ప్రకాష్ రావు, సిపిఎం నాయకులు జి శ్రీనివాసులు; తంబి శ్రీనివాసులు,టి మహేష్; తదితరులు పాల్గొన్నారు.

# పోలినేనిపాలెంలో వీధి దీపాలకు మరమ్మతులు





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో వీధి దీపాలకు సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి మరమ్మతులు చేపట్టారు. గామంలో ప్రధాన రహదారి వెంట ఉన్న వీధి దీపాలు మరమత్తులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరమ్మతులకు గురైన వీధి లైట్లను సిబ్బంది చే మరమ్మతులు చేపట్టారు . పాలు చోట్ల కొత్తవి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమరేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన ద్రుష్టి కి తీసుకొని వస్తే సమస్య ను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అనుమోలు సుబ్బారావు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పలు విగ్రహాలను సందర్శించిన సబ్ కలెక్టర్

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 28**

మార్కాపురం పట్టణంలోని కొండేపల్లి రోడ్‌లో మార్కాపురం పట్టణం లోని కొండేపల్లి రోడ్‌లో నంది యూత్ఆ ధ్వర్యంలో నిర్వహించిన శ్రీ నంది వినాయకేశ్వర స్వామి వారి తొలి రోజు పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన భరతనాట్యం ప్రదర్శన భక్తులను అలరించింది. మార్కాపురం సబ్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట్ త్రివినాగ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంది యూత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి







**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 28**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తో అక్రమాలకు చెక్ పెట్టవచ్చునని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. మండలంలోని తన స్వంత గ్రామం బడేవారిపాలెం లో గురువారం ఉదయం స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఋూ. గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా స్వయంగా కలవచ్చని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు.అందులో భాగంగా పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్ కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించింది అన్నారు. కార్డు దారుల బయోమెట్రిక్ ఓటిపి ద్వారా కార్డు పొందవచ్చునన్నారు.. ఇప్పటి వరకు రైస్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరి ఫోటో ఉండేదని ఇప్పుడు ఆస్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని ఇతర కుటుంబ సభ్యుల పేర్లు మాత్రమే నమోదు చేస్తారని తెలిపారు.గతంలో రేషన్ కార్డు పై అధికారంలో ఉండే సీఎం ఫోటోలు ఉండేవని స్మార్ట్ కార్డులో ప్రభుత్వ చిహ్నం మాత్రమే ఉంటుందన్నారు ప్రస్తుతం ఇవ్వనున్న స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డులు తరహాలో ఉన్నాయన్నారు .ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నయీం అహ్మద్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, పార్టీ నాయకులు పొడపాటి నరసింహం ఇంటూరి శంకరయ్య, కృష్ణ, గురజాల బెంజిమెన్, వలేటి లక్ష్మీనరసింహం, గుత్తా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ ఉత్తమ ఉద్యోగుల సన్మాన సభ

ఎమ్మార్పీఎస్, ఎం.ఈ.ఎఫ్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహణ






**మార్కాపురం టౌన్ 10 పవర్ ఆగస్టు 28**

పట్టణం లోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మాదిగ ఉత్తమ ఉద్యోగులు, పదోన్నతులు పొందినవారికి సన్మాన కార్యక్రమం మాదిగ ఉద్యోగుల సంఘం, ఎంఆర్పిఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎంఈఎఫ్ మార్కాపురం అధ్యక్షుడు ఏలియా ఆధ్వర్యంలో నిర్వహించగా సభ అధ్యక్షుడిగా జిల్లా ఎం ఈ ఎఫ్ ప్రధాన కార్యదర్శి జీవ రత్నం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు బొంత యేసుదాసు మాదిగ పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉద్యోగులు మాదిగ ఉద్యోగులంతా ఐక్యత కలిగి మన సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. అలాగే హైదరాబాదులో నిర్మించ తలపెట్టిన జాంబవంతుని భవనం ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులను సత్కరించుకోవడం ఎంతో అభినందనీయమని తెలియజేశారు. అనంతరం ఈ సంవత్సరం ఆగస్టు 15వ తారీఖున 79 వ స్వాతంత్ర దినోత్సవం రోజు మంత్రి బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు గ్రహీతలకు, కానిస్టేబుల్, టీచర్స్ నుండి హెచ్ఎమ్ కు పదోన్నతి పొందిన హెచ్ఎం ఏలియా, అంగన్వాడీ సూపర్వైజర్ బి.జ్యోతి, వార్డెన్, కాశయ్య, హెచ్ఎం, శ్యామ్ సుధాకర్, వీఆర్ఏ రాజేష్, ఉద్యోగులకు మేమెంటో, దృశ్యాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పందిటి కాశి రావు మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్సీ కుమార్, సంజీవయ్య, జోసెఫ్,హానోజీరావు, లూకా, చార్లెస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు**





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

వినాయక ప్రతిమల నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు తెలిపారు. గురువారం నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామం వద్ద ఉన్న సముద్రతీర ప్రాంతం వద్ద వినాయక నిమజ్జనం ప్రదేశాన్ని నాగులప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా తో కలిసి పరిశీలించారు. వినాయక నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఒక ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన నిమజ్జనం చేసే ప్రజలకి జాగ్రత్తలు తెలియజేశారు. గ్రామానికి సంబంధించిన ఈత వచ్చిన గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయమని తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ 2 రాజుపాలెం కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలు మండలంలోని పలు మండల ప్రాథమిక పాఠశాలలను కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మంగళవారం ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం మండలంలోని జి వెంకటాపురం లో గల మండల ప్రాథమిక ఏకోపాధ్యాయ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా పాఠశాలల్లో అమలు జరుగుతున్న విద్యా విధానం విద్యార్థులకు అందిస్తున్న బోధన నాణ్యత మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర వాటిని పరిశీలించారు ఆ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుడు మొగల్ బేగ్ కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు..విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు స్వీకరించారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు బేగ్, సిఆర్పి రామాంజి తదితరులు పాల్గొన్నారు. కాగా రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కూరాకు వారి పల్లె లోని మండల ప్రాథమిక పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జీవి చంద్రశేఖర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, సహోపాధ్యాయుడు కిరణ్ కుమార్, సిఆర్పి రామాంజి పాల్గొన్నారు. అనంతరం ఆయన మలికే పల్లెలలో గల మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. మలికే పల్లె మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆ కార్యక్రమంలో మలికే పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత ,సహోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి, సి ఆర్ పి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పర్యావరణానికి మేలు

**- రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్‌కుమార్**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 28**

ప్రకృతి వ్యవసాయం పర్యావరణానికి మేలు చేస్తుందని, రైతుల ఖర్చులు తగ్గి, మంచి లాభాలు వస్తాయని, రసాయన ఎరువులు, మందులు మానుకుని జైవ పద్ధతులు అవలంబించాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్‌కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) సూచించారు. సౌత్ కోస్టల్ జిల్లాలలోని ప్రకాశం జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి పాల్గొన్నారు. మొదట నాగులుప్పలపాడు మండలం బి.నిడమానూరు గ్రామంలో రైతు ఎం. అనుపమ 7 ఎకరాల్లో పీఎండీఎస్ సాగును, అనంతరం పోతవరం గ్రామంలో పి. శేషారావు మొక్కజొన్న క్షేత్రాన్ని వీక్షించారు. తదుపరి రైతు సేవా కేంద్రంలో విజయ్‌కుమార్ రైతులతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో చర్చలు జరిపారు. తరువాత ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో మాధురి డ్రై ప్యాడి క్షేత్రాన్ని కూడా వీక్షించారు. అనంతరం కలెక్టరేట్ సిసి హాల్లో సౌత్ కోస్టల్ ఐదు జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిఎల్ గోపీచంద్, సౌత్ కోస్టల్ జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఇడుపూరు బోడపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు28**

మండలంలోని ఇడుపూరు,బోడపాడు గ్రామలలో మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు మన గ్రామ వ్యవసాయ సహాయకులు , గ్రామ రెవిన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్ట పరిహారము, వేసినటువంటి పంటను మద్దతు ధర లభిస్తుందన్నారు. కౌలుకు వేసుకునేటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవలెను. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటలు బీమా పథకాన్ని ఆగస్టు 30వ తారీకు తో ముగుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.






# అభివృద్ధి సంక్షేమం టిడిపిదే మోసాలు వైసీపీదే..!

## ఎర్రగొండపాలెంలో వైసీపీ మోసాలు బట్టబయలవుతున్నాయి -ఎరిక్షన్ బాబు



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 28**

పుల్లలచెరువు మండలం చాపలమడుగు గ్రామంలో పుల్లలచెరువు సొసైటీ చైర్మన్‌గా పాతకోటి రామిరెడ్డి, మెంబర్లు నారు వెంకట రామిరెడ్డి, పసుపులేటి పెద్దకొండలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి పూల మాలలతో టపాసులతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన వైసీపీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.

**టీడీపీ యువతకు ప్రాధాన్యం ఇస్తుంది...:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యువతకు నామినేటెడ్ పోస్టులు కట్టబెడుతూ బాధ్యతలు ఇస్తోందని ఎరిక్షన్ బాబు తెలిపారు. యువకులు పదవుల్లో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్వాసం ఉంచారని గుర్తుచేశారు.మన ప్రాంతంలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని, రైతులు వర్షాధారపడి పంటలు సాగు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు సకాలంలో మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడం టిడిపి ధ్యేయమని చెప్పారు. సింగిల్ విండో సొసైటీలను రైతుల కోసం తీసుకొచ్చింది ఎన్టీఆర్ నేతృత్వంలోని టిడిపేనని గుర్తు చేశారు.

**పెన్షన్ల పెంపు చరిత్ర...:** పెన్షన్ల పెంపులో నిజమైన చరిత్ర టిడిపిదేనని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్, వైసీపీ పెంచిన దానికంటే గణనీయంగా చంద్రబాబు గారు పెంచారని, నేడు ప్రతి అరుడు 4000 పెన్షన్ పొందుతున్నది చంద్రబాబు కృషి ఫలితమేనని చెప్పారు.

**వైసీపీ మోసాలు...:** జగన్మోహన్ రెడ్డి హయాంలో అమలు కాని వాగ్దానాలను ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.అన్నక్యాంటీన్ మూసేసింది వైసీపీ – మళ్లీ ప్రారంభించింది చంద్రబాబు. నిరుద్యోగ భృతి రద్దు చేసింది జగన్ – తిరిగి అందజేస్తున్నది టిడిపి. ఇల్లు, గ్యాస్, తల్లికి వందనం ఇవన్నీ చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే" అని ఎరిక్షన్ బాబు దుమ్మెత్తి పోశారు.

**అభివృద్ధి టిడిపిదే... :** ఎర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు వరకు రెండు కోట్లతో రోడ్లు నిర్మించడం, ఎస్సీ కాలనీల్లో కోటి రూపాయల రోడ్లు వేయడం, హాస్టల్స్, డిగ్రీ కాలేజీలు, జలజీవన మిషన్ వంటి అభివృద్ధి పనులు అన్నీ టిడిపి హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు.ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఒక్క దళితుడికైనా లోన్ వచ్చిందా? ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చారా? ప్రజలను మోసం చేసిన చరిత్ర వైసీపీదే అని నిలదీశారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ప్రజలు ఇకపై మోసపోకూడదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధి – సంక్షేమాన్ని అందరికీ చేరేలా చేయాలి అని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. ఎర్రగొండపాలెంలో వైసీపీ మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అభివృద్ధి – సంక్షేమం టిడిపిదే, మోసాలు మాత్రం వైసీపీదే అని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్,కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, చేకూరి సుబ్బారావు, రెంటపల్లి సుబ్బారెడ్డి, పోట్ల గోవింద్, లక్ష్మణ్, గజ్జుల్లి భాస్కర్,మండల నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక చవితి వేడుకలు

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో వినాయక చవితి వేడుకలు గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మణికంఠ శర్మ కళ్యాణ మహోత్సవం ఉభయ దాతలతో గజవల్లి పెద్దబాబు పి సతీష్ .పి కోటేశ్వరరావు. చీరెళ్ళ సుబ్బారావు. ఎస్. నవీన్ .జి. మురళి. వారి దంపతులతో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు భక్తులకు ఆలయ కమిటీ వారు ఈత ప్రసాదాలు పంపించేశారు ఈ కార్యక్రమంలో కె.వి.నాయుడు చెన్నారెడ్డి, నవీన్ రవిశంకర్ మాధవ్ లక్ష్మణ్ వెంకీ చరణ్ హరీష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గల్లీ కా గణేష్ యూత్‌ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.



## అనివేటి మండప నిర్మాణానికి మంచిరాజు 50,000 వితరణ



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 28**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. గురువారం పట్టణంలోని మంచిరాజు వెంకట మురళీమోహన్ ధర్మపత్ని అపర్ణ పెద్ద కుమారుడు వంశీ కృష్ణ, ధర్మపత్ని హనుమత్ ప్రశాంతి, కుమార్తెలు దీత్య ఆర్యాహి, ధృతి ఐనితి 50,000 అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## బిఎంఆర్ బిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కడియాల లలిత్ సాగర్



**దొనకొండ ఆగస్టు28 పెన్ పవర్**

మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి ఏజెన్సీస్ అధినేత బోరిగర్ల వెంకటేశ్వర్లు ఆరవల్లిపాడు గ్రామంలో బి ఎం ఆర్ బిల్లింగ్ స్టేషన్. ఇండియన్ ఆయిల్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఎం.ఆర్ ఫిల్లింగ్ స్టేషను ప్రారంభోత్సవం చేసి ఈ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ చుట్టుప్రక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి అని అడిగి తెలుసుకుని బోరిగర్ల వెంకటేశ్వర్లుకు లలిత్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ శివ కోటేశ్వరరావు, ఒంగోలు నియోజక వర్గ పరిశీలకులు మోడీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు,మాజీ ఏఎంసి చైర్మన్ వెంకటయ్య, బోరిగొర్ల ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రమైన సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను కనిగిరి డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు నిమజ్జనం ప్రశాంతంగా శాంతి భద్రతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు దొంగతనాలు నేరాలు జరగకుండా గట్టి నిఘా పెట్టాలని, పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మండల కేంద్రమైన సిఎస్పురం లోని దొంగతనం జరగకుండా వ్యాపారస్తులను సీసీ కెమెరాలు ఏర్పాట్ల ఏర్పాటు చేసుకునే విధంగా వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలిపారు అనంతరం స్టేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్, వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# విభిన్న ప్రతిభావంతులకు కూడా మెరుగైన విద్యను అందిస్తున్నాం

## విభిన్న ప్రతిభావంతుల మెడికల్ క్యాంపు లో ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 28:**

విభిన్న ప్రతిభావంతుల కు కూడా మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎం ఆర్ సి కార్యాలయంలో గురువారం ఉదయం ప్రభుత్వం వారు కందుకూరు నియోజకవర్గం లోని విభిన్న ప్రతిభావంతుల కొరకు మెడికల్ క్యాంపు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కందుకూరు నియోజకవర్గంలో కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు మండల కేంద్రంలలో విభిన్న ప్రతిభావంతుల విద్య అభివృద్ధికి భవితా సెంటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఆదుకొని సమాజంలో వారంతట వారు బతుకుతెరువు పొందే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులకు 3000 రూపాయలు పెన్షన్ అందించేవారని కానీ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వారి పెన్షన్ 6000 రూపాయలకు పెంచిందని తెలిపారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ చదువుకొని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తుందని తెలిపారు. మన కందుకూరు నియోజకవర్గం లో మొత్తం 373 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ప్రతి వారం ఫిజియోథెరపీ డాక్టర్ చే పరీక్షలు చేయిస్తూ నిరంతరం వారికి ఐ ఈ ఆర్ టి టీచర్ల ద్వారా విద్యాబోధనను అందించడం జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కొరకు ప్రభుత్వం డాక్టర్స్ ని పంపించి మన నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన వారికి అవసరమైన సిపి చైర్స్, వీల్ చైర్స్, హియరింగ్ హెడ్స్, బ్రెయిలీ కిట్, ట్రై సైకిల్స్ ను అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంఈఓ లు ఎం ఎం కె శర్మ, కె సుబ్బారెడ్డి, నెల్లూరు జిల్లా సీఎమ్ఓ పెంచలయ్య, కోఆర్డినేటర్ ప్రసాదరావు, ఎమ్మార్వో లావణ్య ఎంపీడీవో రత్నజ్యోతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దళిత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా వెంకటనారాయణ

## సంస్మరణ సభలో ప్రజా సంఘాల నాయకుల ఉద్ఘాటన



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 28**

బహుజనోద్యమ నేత పీడిత, తాడిత ప్రజా పక్షపాతి దళిత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా. వెంకట నారాయణ11వ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ అథ్లెటిక్ అండ్ డ్రమటిక్ అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం నిర్వహించారు. దళిత, బహుజన, విప్లవ, వామపక్ష ప్రజా సంఘాలా నాయకులు పాల్గొన్ని మాట్లాడుతూ కట్టా వెంకట నారాయణ తన జీవితాంతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యత కోసం కృషి చేశారని, దళిత మహాసభ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని అనగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గేరాచిరంజీవి, రావులకొల్లు. బ్రహ్మానందం, గాండ్ల హరి ప్రసాద్, డి.సి.హెచ్ మాల కొండయ్య, రేణమాల అయ్యన్న, ముప్పవరపు.కిషోర్, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగం రూపకర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. కట్టా వెంకట నారాయణ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎల్ ఓ సి చెక్కు అందచేసిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం రాచర్ల మండలం, ఆకవీడు గ్రామానికి చెందిన సాయిశెట్టి నాగబ్రహ్మాచారికి ఎల్ ఓ సి ద్వారా 1,50,000 లు అందచేశారు. గత కొన్ని రోజులుగా బ్రహ్మాచారి ఉదర భాగంలో ఆనారోగ్య సమస్యతో బాధపడుతూ తన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బ్రహ్మాచారి వైద్య ఖర్చులకు రూ. ఒక లక్ష యాభై వేల రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి తనకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, లింగన్న, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ప్రజాపంపిణికే స్మార్ట్ రేషన్ కార్డులు

## మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు.

## లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి కార్డులు అందజేసిన నాగరాజు.



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగష్టు 28**

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు, నిత్యవసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టి, లబ్ధిదారులకు సక్రమంగా అందేలా, ఎక్కడైనా తీసుకునే వెసులుబాటు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని, ఈ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే పండుగ వాతావరణంలో ప్రారంభమైనది. లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి అధికారులు, నాయకులు స్మార్ట్ కార్డులను ఆయా గృహాల వారికి అందజేస్తున్నారు. మండలంలోని అమ్మవారిపాలెం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను తన చేతులమీదుగా అందజేసి, కార్డు ఆవశ్యకతను వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం; ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రజా సేవలను మరింత సులభతరంగా, త్వరితగతిన అందించేందుకు ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందన్నారు. దీనిలో భాగంగానే ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను ఇచ్చిన మాటమేరకు ప్రవేశపెట్టి, ప్రజలకు ఉచితంగా, వారి ఇళ్లవద్దే అందించే పక్రియను కొనసాగిస్తున్నదని నాగరాజు అన్నారు. ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డులపై ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే కుటుంబ సభ్యుల వివరాలతో పాటు, ఈకేవైసీ స్థితి, రేషన్ వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ స్థితి, డిపో వివరాలు వంటివి తెలుస్తాయన్నారు. అదేవిధంగా ఈ కార్డు ఉపయోగించి రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు కూడా సమాచారం చేరేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. దీనివలన పంపిణీలో అవకతవకలకు పాల్పడే అవకాశం దాదాపు ఉండదన్నారు. ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే అవకాశం ఈ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా వీలవుతుందని జనిగర్ల నాగరాజు ఈ సందర్భంగా తెలియజేశారు.



## విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో

# మరో పోరాటానికి సిద్ధం కండి

## సీపీఎం గుడ్లూరు కమిటీ పిలుపు






**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 28:**

వామపక్ష పార్టీల పిలుపుమేరకు గుడ్లూరు మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ ప్రైవేట్ కరణ నిలిపివేయాలని, అదానీ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ నిరసన ర్యాలీ గురువారం జరిగినది. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు పోరాడారని, ఈ పోరాటంలో సిపిఎం నాయకులు రామకృష్ణ, బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభుత్వ తూటాలకు బలైపోయారని, అమరవీరుల స్ఫూర్తితో, కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా, మరో విద్యుత్ పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 2000 సంవత్సరంలో జరిగిన పోరాట ఫలితంగా 20 సంవత్సరాలు చార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు వెనకాడాయని, మరలా, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసి, ఇబ్బందుల పాలు చేస్తున్నారని, విద్యుత్తును అదానికి కట్టబెట్టడానికి కృషి జరుగుతుందని, దీనిపై పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో చార్జీలు పెంచారని, ప్రస్తుత మంత్రి లోకేష్ గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొడతామని చెప్పారని, ఈరోజు ఆయనే అదాని స్మార్ట్ మీటర్లు బలవంతంగా పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు పెట్టిన దగ్గర ప్రజల ప్రతిగటించి పెట్టకుండా చేయాలని ఆయన అన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ చేసేదానిలో రెండు ప్రభుత్వాలు ఒకటేనని, ఇద్దరు కూడా ఆదానికి లాభాలు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నారని ఆయన అన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, పెంచిన చార్జీలు రద్దు చేయాలని సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. గుడ్లూరు సిపిఎం శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, సిపిఎం సీనియర్ నాయకులు, దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.మాల్యాద్రి, రామచంద్రయ్య, నేలటూరి తిరుపాలు, వల్లెపు కొండయ్య, ఎస్కే షరీఫ్, సుభాన్, కె.మహేష్, డి.సీతారాం, మాలకొండయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుంకర విజయలక్ష్మి, మల్లేశ్వరి, కోటేశ్వరమ్మ, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విరిగి పడ్డ చెట్టు కొమ్మ ఇబ్బందులుపడ్డ వాహన చోదకులు

## స్పందించి విరిగి పడ్డకొమ్మను తొలగించిన మున్సిపల్ కమిషనర్ రమణ బాబు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 28**

గిద్దలూరు పట్టణంలోని మాయ బజారులో గల వెటర్నరీ హాస్పిటల్ కాంపౌండ్ లో వున్న పెద్ద చెట్టు కొమ్మ విరిగి గురువారం సాయంత్రం విరిగి పడింది. కొద్దిపాటి వర్షంతో ఈదురు గాలులు వేయడంతో చెట్టుకొమ్మ విరిగి రోడ్డుపై పడింది. ఎప్పుడు రద్దీగాఉండే రోడ్డుపై ఆ సుమయంలో ఎవరు లేక పోవడం వలన పెను ప్రమాదంతప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చెట్టు విరిగిపడ్డ సమాచారం తెలుసుకున్న మున్సిపాలిటీ కమీషనర్ రమణ బాబు , సిబ్బంది జేసిబితో సంఘటనా స్థలానికి చేరుకొని విరిగిపడిన కొమ్మను యుద్ధ ప్రాతిపదికన తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేశారు . జోరు వర్షంలో కొమ్మను తొలగింపునకు కృషి చేసిన కమీషనర్ ను ప్రజలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితి పర్వదినాన ఆర్థిక సహాయం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రంలోనిసుందరయ్య కాలనీలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి యర్రగొండపాలెం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ షేక్షావలి వినాయక చవితి ఉత్సవాల నిమిత్తం కుల మత విభేదం లేకుండా ఐదువేల రూపాయలను సుందరయ్య కాలనీ యువకులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నేపథ్యంలో సుందరయ్య కాలనీ వాసులు సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షేక్షావలికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, గాలీం,కాశయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పారిశుద్ధ్యనికి ఇంకుడు గుంతలు తప్పనిసరి

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 28**

కొనకనమిట్ల మండలంలో దివ్యంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్,ప్రత్యేక అధికారి సువార్తమ్మ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా కాట్రగుంట గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన ఇంకుడు గుంతలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవడం వల్ల పారిశుద్ధ్యం మెరుగవడమే కాకుండా భూగర్భ జలాలు కూడా వృద్ధి చెందుతాయని గ్రామస్తులకు వివరించారు. అనంతరం కాట్రగుంట గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.శ్రీనివాసరెడ్డి,ఉపాధి హామీ పథకం ఏపిఓ బుల్లెనరావు పాల్గొన్నారు.



# దారకానిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

## రైతులకు పలు సూచనలు చేసిన ఎంఏవో రవికుమార్ -రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 28:**

దారకానిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, లాభసాటి వ్యవసాయంపై రైతులకు ఏవో పలు విలువైన సూచనలు చేశారు. స్థానిక ఎంఏఓ రవికుమార్ మాట్లాడుతూ పీఎండీఎస్ (ప్రీ మాన్ సూన్ డ్రై సోఇంగ్) ఒకే పంటపై ఆధారపడిన రైతులకు వ్యవసాయంలో నస్టాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రకృతి ఉత్పాతాలు, వాతావరణం అనుకూలించకపోవడంతో ఆర్థిక నష్టాలు సంభవించే వీలుందన్నారు. అయితే అంతర పంటల సాగులో ఆ విధమైన పరిస్థితి వుండదని, నీటి సౌకర్యం ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే పంటలు అతివృష్టిని, అనావృష్టిని సైతం తట్టుకొని నిలిచి అధిక దిగుబడులిస్తాయన్నారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు తొలకరికి ముందే విత్తనం వేయడం అంటే (ప్రీ మాన్సూన్ డ్రై సోవింగ్



విధానం) పాటించినట్లయితే భూమిలో సారం పెరగడమే కాకుండా ఆయా పంటల నుండి కొంత మేర దిగుబడులను పొందవచ్చునని, పశు గ్రాసంగా ఉపయోగపడటమే కాకుండా, ఈ నేల నీటి ఎద్దడిని తట్టుకొని ప్రధాన పంటల్లో అధిక దిగుబడిని ఇచ్చేందుకు ఈ పీఎండిఎస్ విధానం ఉపయోగపడుతుందన్నారు. అందుకే చాలా మంది రైతులు రెండు, మూడు ఏళ్లుగా వానాకాలం పంటలకు ముందు ఈ విధానం పాటిస్తూ మంచి ఫలితాలను పొందుతున్నారన్నారు. విషతుల్యమవుతున్న ఆహారం, ఇంకోవైపు దెబ్బ తింటున్న భూసారం, వీటన్నింటికీ ఏకైక పరిష్కారం ప్రకృతి వ్యవసాయమేనని గుర్తించిన ఔత్సాహిక రైతులు ఈ విదానంలో సాగుకే మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వాలు కూడా ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్నాయి. వర్మి కంపోస్టు, పశువులు, కోళ్లు, గొర్రెల ఎరువుల వంటివి సహజంగా లభ్యం కావడం సామాన్య రైతుకు కష్టమే అవుతోందని, వాటికి బదులు నవధాన్యాల సాగుతో సహజసిద్ధ ఎరువులు తయారు చేయడం ప్రతి రైతుకూ వరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్టతో పాటు పెసలు, ఉలవలు, మినుములు పప్పు దినుసులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, సుంగంధ ద్రవ్యాలు, దుంపజాతి విత్తనాలను కలిపిన నవధాన్యాల సాగుకు అధికారుల సూచనలతో ఔత్సాహిక రైతులు సాగు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు రమణయ్య మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు భూములు గుర్తించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 28**

ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములను త్వరగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొన్నారు. పీ. ఎం. కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్స్, ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు భూముల గుర్తింపు, యూరియా లభ్యత - అపోహల తొలగింపు, పెన్షన్ల వెరిఫికేషన్ - అర్హులకు కొనసాగింపు, భూగర్భ నీటి మట్టం పెంపు, జిల్లా జువైనల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత జిల్లాల వారీగా సీ.ఎస్. సమీక్ష నిర్వహించారు. అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. పెన్షన్ల వెరిఫికేషన్ పై అప్పీల్ చేస్తే, విచారణ పెండింగ్లో ఉన్న వారికి కూడా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన చెప్పారు. కాగా, పీ.ఎం.కుసుమ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి భూముల గుర్తింపును వేగవంతం చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దొనకొండ మండలం బాధాపురం గ్రామంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి 2149 ఎకరాల భూములను ఇప్పటికే గుర్తించామన్నారు. జిల్లాలో సాగుకు అవసరమైన స్థాయిలో యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అక్రమంగా నిలువ ఉంచినా అధిక ధరలకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం పెంచేలా డ్వామా, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఇరిగేషన్ ఎస్.ఈ.;;వరలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పి.డి. నారాయణ, ఐ.సీ.డీ.ఎస్. పీ.డీ. సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో గణపతి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మండపంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు గ్రామంలో పండుగ వాతావరణంతో కళకళలాడింది ప్రత్యేకంగా మండపంను రంగురంగుల దీపాలతో అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక నామస్మరణతో పూజలు నిర్వహించారు పండుగ సందడి ప్రజల ఉత్సాహం భక్తుల భక్తి రస పూరిత భాగస్వామ్యం ఈ వేడుకలకు మరింత ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గురువారం అయ్యలూరివారిపల్లి గ్రామంనకు చెందిన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకునే వినాయకుడు భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మనిచ్చినందున ఆ రోజున దేశ ప్రజలు వినాయక చవితి జరుపుకుంటారని, వినాయక చవితి పండుగ ప్రజలలో ఐక్యత భక్తి శ్రద్ధను పెంపొందించే పవిత్రమైన పండుగని అన్నారు ప్రతి ఇంట్లో గణేశుని ఆశీస్సులు ఉండాలని, విగ్నేశ్వరుడు ప్రతి ఇంటికి ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం ప్రసాదించాలని, వినాయక స్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి విఘ్నాలు తొలగి, ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి కలుగుతుందని, వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# మహిళ హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

## - మూడు లక్షల విలువైన సొత్తు స్వాధీనం

## - సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్త య్య వెల్లడి

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ ఆగష్టు 28**

ఈనెల 23వ తేదీన జరిగిన ఒంటరి మహిళ హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్త య్య తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాల మేరకు అంబేద్కర్ నగర్ కు చెందిన చెరుకూరి సుబ్బాయమ్మను అదే గ్రామంలో నివాసముండే నత్తల మమత, ఆమె కుమారుడు మణికంఠ, మధుమాల మాధురి హత్య చేసినట్లు తెలిపారు. ముద్దాయిలైన మమత, మాధురీలు మృతురాలు సుబ్బాయమ్మ వద్ద నుండి డబ్బు అప్పుగా తీసుకున్నారు. ప్రతిరోజు వడ్డీ చెల్లించే విధంగా ఒప్పందం అయ్యారు. డబ్బుల కోసం సుబ్బాయమ్మ వారిపై ఒత్తిడి చేయడం ప్రారంభించింది. డబ్బు వసూల్ కోసం కొంతమంది పురుషులను పంపి మమత, మాధురి లపై శారీరకంగా వేధించే ప్రయత్నాలు చేయించేది. వడ్డీ చెల్లించలేని పరిస్థితుల్లో మృతురాలు వారిని బూతులు తిట్టడం బెదిరింపులు మొదలుపెట్టింది. ఈ పరిస్థితుల్లో మమత, మాధురి మణికంఠ ముగ్గురు సుబ్బాయమ్మని హత్య చేసేందుకు పథకం వేసుకున్నారు. ఈ క్రమంలో మృతురాలు మమతకు ఫోన్ చేసి తనకు బెల్లం పాయసం కావాలని తీసుకు రమ్మని కోరింది అదే అవకాశం గా భావించిన ముద్దాయిలు పాయసాన్ని తయారుచేసి అందులో నిద్రకు ఒళ్ళు నొప్పులకు




వినియోగించే బిళ్ళలను కలిపి ఆమెకి ఇవ్వడం జరిగింది. దీంతో సుబ్బాయమ్మ మత్తుగా పడిపోవడంతో నత్తల మమత తన కుమారుడు మణికంఠను పిలవడంతో తాను సుబ్బాయమ్మ ముఖంపై దిండుతో ఊపిరాడకుండా చేయడంతో ఆయన మృతి చెందిన జరిగిందని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై మహేంద్ర ఏఎస్ఐ మొహిద్దిన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# నల్లగుంట్ల గ్రామంలో పొలంబడి







**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 28**

మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామం లో వ్యవసాయ శాఖ వారు జి ఏ పి పొలం బడి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు, యర్రగొండపాలెం వారు ఈ వెంకట రమణ మాట్లాడుతూ. మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం గురించి, భూసారా పరి సంరక్షణ పథకం కింద ఉచితంగా భూసారా పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పాల్గొని ఈ పొలం బడి కార్యక్రమం తక్కవ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వీవీఏ మాధురి, రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన చేసిన వసంత లక్ష్మి





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 28**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనీది నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు.గురువారం మార్కాపురం పట్టణంలో వివిధ వార్డులలోని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. దూదేకుల అబ్దుల్ రెహమాన్ కి 2,57,097 రూపాయలు,నగలపాటి వెంకట రమణ కి రూ 15,541, గాలి పెద్ద చెన్నారెడ్డి కి రూ: 67,729, కందెపు పుల్లమ్మ కి రూ:98,864, షేక్ బాదుల్లా కి రూ: 22,260,పైడిమర్రి శ్రీనివాసులుకి 86,058 రూపాయలు,దేవతి ప్రకాష్ రావు కి 1,15,386 ,దూదేకుల చిన్న మీరావలి కి రూ: 1,31,595,సయ్యద్ సుభానికి 1,15,536 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# వెంకటాచలం మండలంలో కాకాణి పర్యటన







**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 28**

వెంకటాచలం మండలంలో కనుపూరు, వడ్డీపాళెం, కసుమూరు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, పలు విషయాలు చర్చించిన మాజీ మంత్రి కాకాణి. కనుపూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల గాయపడిన కనుపూరు గ్రామ సర్పంచ్ నాటకం శీనయ్యను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. వడ్డీపాళెం గ్రామంలో ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తురకా శీనయ్యా ను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుసేన్ సతీమణి చనిపోవడంతో, హుసేన్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ధైర్యం చెప్పిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవళ్ల రమణయ్య తల్లి ఇటీవల మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను, ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాతపాటి కొండయ్యను పరామర్శించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.

## వినాయక చవితి ఘనంగా నిర్వహిస్తున్న జనసేన నేత తులబందుల సురేష్...

**సీతారామపురం పెన్ పవర్-ఆగస్టు28**



సీతారామపురం మండలంలోని అయ్యావారిపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి, గౌతమ్ నగర్, వడ్లవారిపల్లి గ్రామాలలో పలుచోట్ల నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు సలహా మేరకు అయ్యవారిపల్లి జనసేన నాయకుడు తులబందుల సురేష్ అండగా నిలిచాడు. అయ్యవారిపల్లి గ్రామంలో అన్నదానం, అయ్యవారిపల్లి మెయిన్ రోడ్డు వద్ద, వడ్ల వారి పల్లి గ్రామాలలో వినాయక బొమ్మలను, గౌతమ్ నగర్ లో జరిగే వినాయక ఉత్సవాలకు డెకరేషన్ లైటింగ్ లను ఏర్పాటు చేయించారు. అయ్యవారిపల్లి పంచాయతీ అభివృద్ధిలో భాగంగానే గత కొన్ని సంవత్సరాలుగా సొంతనిధులతో పలు, సేవా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని జనసేన నాయకుడు తులబందుల సురేష్ తెలిపారు.

## విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### మండల విద్యాశాఖ అధికారులు.





**కావలి -పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నేడు పట్టణంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య (1), సిహెచ్. వెంకటసుబ్బయ్య (2), తెలిపారు. కావున ఈ క్యాంపునకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని వీరిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్ చైర్ సిపి చైర్, రోలేటర్, ఎం ఆర్ కిట్ , బ్రైలీ కిట్, మొదలగు ఉపకరణాలు అందజేస్తారని అన్నారు. దీనికి అవసరమైన డాక్యుమెంట్స్ 3 పాస్ ఫొటోస్ ,ఆధార్ కార్డ్,సదరం సర్టిఫికెట్, యు డి ఐడి కార్డు, గుర్తింపు కార్డులను, తీసుకొని క్యాంపునకు హాజరు కావాలని అని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలిన్కో ద్వారా త్వరలో ఉపకరణాలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో అమెరికా నివాసి బద్రి లంకెళ్ళ



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 28 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి చిత్తూరు నివాసి అమెరికాలో స్థిరపడిన బద్రి లంకెళ్ళు కమిషనర్ – మాడిసన్ మెట్రోపాలిటన్ సీవరేజ్, డిస్ట్రిక్ట్ కమిషన్ సభ్యులు విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు. సీనియర్ రిపోర్టర్ షేక్ రఫీ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వాదం ఇప్పించారు.

## కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28**

కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను ఎట్టిపరిస్థతుల్లో అలాగే స్మార్టు మీటర్లను అడ్డుకుంటామని వామపక్ష పార్టీల నేతలు స్పష్టం చేసారు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షులు సిపిఐ మంజునాథ,సిపిఎం ధనమ్మ అధ్యక్షత వహించారు. 2వేల సంవత్సరం ఆగస్టు 28వ తేదీన పోలీసుకాల్పుల్లో బషీర్ బాగ్ లో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ "ప్రతిజ్ఞదినం" నిర్వహించారు.ఇందులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గిరిధర్ గుప్తా,సీపీఐ కమిటీ సభ్యులు కోదండ రామయ్య అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పేదప్రజలపై భారాలను మోపడం ఆపాలన్నారు. ట్రూఅప్ ఛార్జీలను నిలిపి వేయాలని, విద్యుత్ ఛార్జీలను పెంచరాదని డిమాండ్ చేశారు.ఇందులో నాయకులు సంజయ్ హారతి,గంగప్ప, లక్ష్మయ్య,గుర్రప్ప శంకరప్ప,రమేష్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తాము.

### హెచ్చరించిన కావలి ముస్లిం మైనారిటీ నేతలు.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తామని కావలి పట్టణ ముస్లిం మైనారిటీ నేతలు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. గురువారం కావలి పట్టణంలోని షాదీ మంజిల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్సీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి ముస్లింలకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడన్నారు. ఎప్పుడైనా ముస్లిం సోదరులకు సమస్య వస్తే ముందుగా స్పందించి పరిష్కారం చూపే వ్యక్తి ఆయనే అని అన్నారు. ఇలాంటి నాయకుడిపై అబద్ధ ఆరోపణలు చేసి నెల్లూరులో కూర్చొని మాట్లాడటం అన్యాయం అని అన్నారు. నెల్లూరు వైఎస్ఆర్సీపీ మైనారిటీ నాయకుడు సమీర్ ఖాన్ వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. నీకు నిజంగా ధైర్యం ఉంటే కావలి టౌన్‌కి వచ్చి మాట్లాడి చూపించాలని, కావాలంటే మేమే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వైఎస్ఆర్సీపీ మైనారిటీ నాయకులందరినీ కూర్చోబెడతామన్నారు. అప్పుడే నీ ఆరోపణలు ఎంత అబద్ధమో బయటపడతాయని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిలు కావలి రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం తగదన్నారు. మా ఎమ్మెల్యే ఏ తప్పూ చేయలేదన్నారు. కావలి ప్రజలు గెలిపించిన నాయకుడిని అవమానించడం మేము సహించమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేసిన సేవలు ఒక్కటిన్నర సంవత్సరంలోనే కనిపిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాల్లో ప్రతాప్ రెడ్డి చేయని అభివృద్ధి పనులు ఆయన చేశారన్నారు. బురియల్ గ్రౌండ్ సహా ముస్లింల సమస్యల పరిష్కారంలో క్రిష్ణారెడ్డి ముందుంటారన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు కేవలం ప్రెస్ మీట్లు పెట్టి బిల్డప్ ఇచ్చే వాళ్ళే అని మైనారిటీ నేతలు విమర్శించారు. కావలిలో ముస్లింల పరిస్థితి తెలుసా? అని సమీర్ ఖాన్ ను ప్రశ్నించారు. సమాజం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుని మాట్లాడాలని, బయట కూర్చొని ఆరోపణలు చేయడం మానుకోమని హితవు పలికారు.ఇకపై మా ఎమ్మెల్యే గురించి ఒక్క మాట మాట్లాడినా మేము నేరుగా ఎదుర్కుంటామని, ఇది మా చివరి హెచ్చరిక" అని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం, అన్సర్, అర్షియా బేగం, ఖమర్ బాబు, ఫిరోజ్, రఫీ, రసూల్, మన్సూర్, ఆశిఫా, పర్వీన్ జానీ, అజ్మల్, అల్తాఫ్, ఎస్దాని, ఇమ్రాన్, మహబూబ్ బాషా, తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## పెరిటిపాడు పరిసర ప్రాంతాలలో చెత్త వేస్తే ఒప్పుకోము చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్న పెరిటిపాడు గ్రామస్తులు



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 28**

సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ప్రధాన సమస్య చెత్త నిల్వ ఉంచే స్థలం. ఆ సమస్యను పరిష్కార దిశగా పెరిటిపాడు పరిసర ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, మరియు తహసిల్దార్ కు స్థలం ఇవ్వడం జరిగింది. కానీ ఆ స్థలంలో చెత్త వేసేందుకు కుదరదని పెరిటిపాడు గ్రామస్తులు చెత్త తీసుకుని వచ్చిన ట్రాక్టర్లను అడ్డుకున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మొత్తం సేకరించిన చెత్తను మా గ్రామం ముందు తీసుకొచ్చి వేయడం ఎంతవరకు సమంజసం అని పెరటిపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు.

## యోగ రాష్ట్ర పోటిలల్లో మరోసారి రెండు బంగారు పతకాలు సాధించిన మాస్టర్ అయిలం సుజాత









**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 28**

ఆగస్టు 21 - 24 వ తేదీ తాడేపల్లిగూడంలో 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ యోగసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి లో యోగ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని శ్రీ శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు (ఉమెన్ సీనియర్ ఫోర్వర్డ్ బెండ్ విభాగంలో మొదటి స్థానం మరియు ట్విస్టింగ్ బాడీ విభాగంలో మొదటి స్థానం) సాధించింది. అలాగే త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ.... యోగ వల్ల మన ఆరోగ్యం ఉల్లాసంగా, ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే మాస్టర్ కు విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వర్ణముఖి నదిలో కుళ్ళిన మహిళ మృతదేహం స్థానికులా... స్థానికేతరులా?

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 28**



ఇటీవల కాలంలో అత్యధికంగా ఆరు బయట ప్రాంతాల్లో అనుమానాస్పద మహిళా మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం పెళ్లకూరు మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో గుర్తించలేని పరిస్థితిలో ఉన్న కుళ్ళిన మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం స్థానికులది మాత్రం కాదని సమీప గ్రామస్తులు అంటున్నారు. స్థానికేతరులు హత్య చేసి నదిలో వదిలేసారా ! అ త్యాయత్నానికి పాల్పడి, హత్య చేసి ఇసుకలో పూ డ్చారా ? అనే అనుమానాలు కూడా స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కూలీ పనుల కోసం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న మేనకూరు సెజ్ పరిశ్రమలకు పొరుగు రాష్ట్రాల నుంచి అనేకులు వస్తుంటారు. కలవకూరు గ్రామానికి కాళహస్తి పట్టణం కూడా సమీపంలో ఉంది. ఆ ప్రాంతం వారు ఎవరైనా అయి ఉంటారేమో అని ఆలోనలు వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా మహిళ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటుందని చర్చించుకుంటున్నారు ఆ మహిళ గుర్తుపట్టలేని స్థితికి చేరింది అనే కోణం ఆలోచిస్తే నీటి తడి తోపాటు ఇసుక పొరల కింద మహిళ శవం గుర్తించలేని రూపురేఖలుగా పూర్తిగా మారి ఉన్నాయి. ఏది ఏమైనా ఇటీవల అనుమానాస్పదంగా చనిపోయిన మృతదేహాలు మహిళలే కావడంతో చర్చనీయాంశం. పెళ్లకూరు ఎస్ ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పీఎం నిమిత్తం 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి చనిపోయిన మృతదేహంపై విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఆర్ ఎస్ ఆర్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రోగ్రాం ముగింపు




**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో 80 గంటల పైథాన్, వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం గురువారం సాయంత్రం తో పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఫినిషింగ్ స్కూల్ ఆఫ్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి సహకారంతో 80 గంటల పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమకు తగిన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం. ఇందులో పైథాన్ ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌లు, డేటాబేస్ ఇంటిగ్రేషన్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఐ సి టి అకాడమీకి చెందిన శిక్షకురాలు శ్రీమతి నందిని తోట గారు ప్రాక్టికల్ ఆధారిత సెషన్లను నిర్వహించి, విద్యార్థులకు అనుభవపూర్వక పరిజ్ఞానం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. సునీల్ రెడ్డి గారు విద్యార్థులను భవిష్యత్తు నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ చేసిన కృషిని అభినందించారు. అలాగే విభిన్న విభాగాల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఈ శిక్షణ ద్వారా తమ కోడింగ్ నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణ రెడ్డి గారు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ సి టి అకాడమీ, %ఐఆర్పు% డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి, మహిళా మెంటార్లు డాక్టర్ పి. బ్రుందావని, శ్రీమతి కె. లిల్లీ గ్రేస్ మేరీ మరియు పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.